## క్లుప్తంగా

### రేపు కాళీమాత ఆలయానికి శంకుస్థాపన

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని మన్నెవారి జలాల్‌పూర్ గ్రామ శివారులో సోమవారం మహంకాళీ అమ్మవారి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు సత్యనారాయణ పేర్కొన్నారు. శ్రీశ్రీశ్రీ విఠల్‌స్వామి పర్యవేక్షణలో నిర్వహించే కార్యక్రమానికి పలువురు గురువులు, పీఠాధిపతులతో పాటు ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే పూజాది కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

### వీధి దీపాల పనులు ప్రారంభం



స్తంభాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేటలో అసంపూర్తిగా స్ట్రీట్ లైట్ల పనులపై 'సాక్షి' దినపత్రికలో కథనం ప్రచురితమైంది. అందుకు గాను సంబంధిత పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి శనివారం పనులు ప్రారంభించారు. తూప్రాన్ – నర్సాపూర్ హైవే డివైడర్ మధ్యలో శివ్వంపేట గ్రామం వద్ద స్ట్రీట్ లైట్లు( ఎల్ఈడీ) ఏర్పాటుకు నిధులు మంజూరైనవి. లైట్లకు సంబంధించి స్తంభాలను క్రేన్‌తో ఏర్పాటు చేశారు. అసంపూర్తి పనులు పూర్తిచేసి మూడు రోజుల్లో ఎమ్మెల్యే సునీతారెడ్డి ద్వారా ఎల్ఈడీ లైట్ల ప్రారంభోత్సవం చేస్తామని పీఆర్ ఈఏ భాస్కర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలో స్ట్రీట్ లైట్ల పనులు పూర్తి అవుతుండడంపై గ్రామస్తులు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తూ 'సాక్షి' దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఆలయంలో పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట్‌రమణారెడ్డి దంపతులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ శక్తిపీఠం అమ్మవారిని శనివారం కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట్ రమణా రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.


### అక్రమంగా చెట్ల నరికివేత



నరికివేసిన చెట్ల వద్ద రాజు

శివ్వంపేట(నర్సాపూర్): ఎలాంటి అనుమతులు లేకుండా పట్టా భూమిలో అక్రమంగా చెట్లను నరికివేశారు. మండల పరిధిలోని రత్నపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి రాజు పట్టా భూమి కొత్తపేట గ్రామ శివారులో ఉంది. అందులో ఉన్న చెట్లను అతని తమ్ముడు నరికివేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెట్లను నరికివేసిన వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం నర్సాపూర్‌లోని అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపాడు.

### రిటైర్డ్ ఉపాధ్యాయుడి మృతి



శివప్ప

టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వీరప్ప తండ్రి భక్తుల శివప్ప కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఉపాధ్యాయ వృత్తిలో తనదైన ముద్రవేశారు. ఆయన మృతిపై మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు సంతాపం వ్యక్తం చేశారు.

# ఓం నమో నారాయణాయ

- జిల్లా వ్యాప్తంగా వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తజనం

జిల్లా వ్యాప్తంగా శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని వైభవంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో స్వామివారికి అర్చకులు పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. వేంకటేశ్వర ఆలయాల్లో ఉత్తర ద్వారం గుండా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పలు ఆలయాల వద్ద ఉత్సవ విగ్రహాలకు పలకీ సేవతో పాటు భజన మండలి సభ్యులు కీర్తనలు ఆలపించారు. చాకరిమెట్ల ఆంజనేయస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు.



పెద్దశంకరంపేట వేంకటేశ్వరాలయంలో భక్తులు



వెల్దుర్తి(తూప్రాన్): లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుంటున్న భక్తులు



పాపన్నపేటలో..



కొంతన్‌పల్లిలో వేంకటేశ్వరస్వామికి పూజలు చేస్తున్న అర్చకుడు



కౌడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్నలో ..



కొల్చారం(నర్సాపూర్): స్వామివారి సన్నిధిలో ..



రామాయంపేటలో ..



చాకరిమెట్లలో..



తూప్రాన్: కూర్మ నరసింహస్వామి ఆలయంలో..



కౌడిపల్లి(నర్సాపూర్): ఆలయంలో ..



ఆంజనేయస్వామి ఆలయం వద్ద ..



కాళ్లకల్ బంగారమ్మ దేవాలయంలో ..



కౌడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్న ఆలయం వద్ద

# బీమా చెక్కుల అందజేత

మెదక్ మున్సిపాలిటీ: మండలంలోని మగ్దంపూర్ గ్రామానికి చెందిన జక్కుల యాదమ్మ, యాదగిరి భార్యా భర్తలు ఇద్దరు ఐదు నెలల క్రితం మరణించారు. వారికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉంది. దీంతో వారి కొడుకు, కూతురుకి రూ.2లక్షల చొప్పున రూ.4,00,000 బీఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరూ బీమా చెక్కులను శనివారం మగ్దంపూర్‌లో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, మండలాధ్యక్షుడు అంజగౌడ్, సర్పంచ్ కళావతి, ఉప సర్పంచ్ రజనీకాంత్, గ్రామ అధ్యక్షుడు గిరిధర్ గౌడ్ నాయకులు జయరాంరెడ్డి, కిష్టయ్య, హనుమంత్ రెడ్డి, యేసు, రాజు, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



మాట్లాడుతున్న ఏఓ బాల్‌రెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశమని మండల నోడల్ అధికారి, ఏపీజీవీబీ చిట్కుల్ శాఖ మేనేజర్ చంపాలాల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రహీంగూడతండాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గన్నీబాయి, పంచాయతీ కార్యదర్శి అఖిల్, మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి, ఏఈఓ రమ్య, వెటర్నరీ అసిస్టెంట్ సురేశ్, ఈసీ భగవాన్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో మూడు ఫిర్యాదులు

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం వెల్దుర్తి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన విద్యుత్ ప్రజావాణిలో కేవలం మూడు ఫిర్యాదులు వచ్చినట్లు ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని మానెపల్లి గ్రామానికి చెందిన ప్రభుగౌడ్, నర్సింలు, ప్రభు అనే రైతులు గతంలో విద్యుత్ చౌర్యానికి సంబంధించి విధించిన జరిమానాలు చెల్లించినా, విద్యుత్ బిలుల్లో చెల్లించనట్లు చూపుతున్నారన్నారు. ఈ విషయంలో విచారణ చేపట్టి బిల్లులో జరిమానా సొమ్ము తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఆటో డ్రైవర్లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



సీఐటీయూ జెండా ఎగురవేస్తున్న ఆటోడ్రైవర్లు

కౌడిపల్లి(నర్సాపూర్): ఆటో డ్రైవర్లకు ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వెంకట్రావ్‌పేట గేట్ వద్ద ముట్రాజ్‌పల్లి, రాజిపేట, వెంకటపూర్(ఆర్) ఆటోడ్రైవర్లతో కలిసి సీఐటీయూ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్ ప్రయానం కల్పించడంతో ఆటో డ్రైవర్లకు ఉపాధి పోయిందన్నారు. ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నా. కార్యక్రమంలో మాలమహానాడు మండలాధ్యక్షుడు శివ, ఆటో కార్మికులు అశోక్, రాఘవేందర్, లక్ష్మన్‌గౌడ్, రవిగౌడ్, సత్యనారాయణ, యాదగిరి పాల్గొన్నారు.

# కాద్లూర్ జాతర ప్రారంభం



టేక్మాల్(మెదక్): మండలంలోని కాద్లూర్ గ్రామంలో మల్లికార్జున స్వామి ఉత్సవాలు సర్పంచ్ పోచయాదయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా బోనాలను ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు. ఇందులో ఉపసర్పంచ్ జ్యోతి బన్సిలాల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



తూప్రాన్: క్రిస్మస్ వేడుకల్లో చిన్నారులు

తూప్రాన్: పట్టణంలోని గీతా స్కూల్లో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు జననం, పశువుల పాక, క్రిస్మస్ ట్రీలను అందంగా ముస్తాబు చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ పి.ఉష, ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకట కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



నర్సాపూర్: విద్యుత్ వెలుగుల్లో సీఎస్ఐ చర్చి

### విద్యుత్ వెలుగుల్లో చర్చి

నర్సాపూర్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని సీఎస్ఐ చర్చిని ప్రత్యేకంగా అలంకరించారు. చర్చి ఫాదర్ రెవరెండ్ దార సందీప్ కుమార్, చర్చి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో చర్చిని ప్రత్యేకంగా విద్యుత్ లైట్లతో అలంకరించారు.

# అయోధ్య రామమందిర అక్షింతల ఊరేగింపు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో శనివారం అయోధ్య రామమందిర అక్షింతలను ఊరేగించారు. రామమందిర అక్షింతల కలుశాలను హనుమాన్ దేవాలయం నుంచి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు ఊరేగించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ జిల్లా సహ కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ.. జనవరిలో అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని అక్షింతల వితరణ కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రాల నుంచి గ్రామాలకు అక్షింతలను పంపిణీ చేసే కార్యక్రమాలు జనవరి 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 22న ప్రతి గ్రామంలో రామాలయ ప్రారంభోత్సవాలు జరుపుకొని అక్షింతలను ఆశీర్వాదం రూపంలో తీసుకోవాలన్నారు. అదేరోజు సాయంత్రం ప్రతి ఇంటివద్ద 5 దీపాలను వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, సర్పంచ్‌లు నర్సవ్వ, నిర్మల సత్యం, బీజేపీ మండలాధ్యక్షుడు భూపాల్, నాయకులు గోవింద్, యాదగిరి, నర్సింలు, వీహెచ్‌పీ విభాగ్ సంఘటన కార్యదర్శి మల్లేశం, చేగుంట కార్యవాహ సురేశ్, భూపాల్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



చేగుంటలో రామమందిర అక్షింతలను ఊరేగిస్తున్న మహిళలు



చిలప్‌చెడ్(నర్సాపూర్): జగ్గంపేటలో ..

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని జగ్గంపేటలో అయోధ్య రామమందిరం అక్షింతలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పల్లకీసేవలో ఊరేగించారు. మండల శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామస్తులు భక్తశ్రద్ధలతో అక్షింతలకు పూజలు చేశారు.

## సంక్షిప్త వార్తలు

### ◆ వనరులు, సమస్యలపై అవగాహన



నర్సాపూర్‌రూరల్: మండలంలోని అవంచ గ్రామంలో శనివారం వ్యవసాయ విద్యార్థులు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కౌడిపల్లి మండలం తునికిలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటి విద్యార్థులు రూరల్ వ్యవసాయ అనుభావాల ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంబంధిత సమస్యలు తెలుసుకొని రైతులకు వనరులు, సమస్యల పరిష్కారం కోసం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తునికి కేవీకే శాస్త్రవేత్తలు, సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీ, పాల్గొన్నారు.

### ◆ ముగిసిన టెక్నికల్ ఫెస్ట్

నర్సాపూర్: నర్సాపూర్‌లోని బీవీ రాజు ఇంజనీరింగు కాలేజీలో రెండు రోజులుగా చేపట్టిన ప్రమోధియన్ 2కే 23 సదస్సు శనివారం ముగిసింది. టెక్నికల్ ఫెస్ట్‌లో భాగంగా బీవీ రాజు కాలేజీతో పాటు పలు ఇతర కాలేజీలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ టెక్నికల్ ఈవెంట్స్, వర్క్‌షాపులు ప్రదర్శించారు. ఉత్తమంగా ఉన్న ఈవెంట్స్‌ను, వర్క్‌షాపులను ఎంపిక చేసి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శనివారం కాలేజీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్‌దూబె ఆయా బ్రాంచ్‌ల హెచ్ఓడీలు బహుమతులు అందజేశారు.

### ◆ పదిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి



పాపన్నపేట(మెదక్): పది పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈఓ నీలకంఠం సూచించారు. శనివారం పాపన్నపేట, యూసుఫ్‌పేట ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చిలో జరగబోయే పరీక్షల కోసం ప్రారంభించిన స్పెషల్ క్లాసులు చక్కగా నడపాలని కోరారు. విద్యార్థులను గ్రూపుల వారీగా విభజించి, ప్రగతి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఆయన వెంట హెచ్ఎం మహేశ్వర్, మాలతీదేవి, టీచర్లు ఉన్నారు.

### ◆ గ్రామాభివృద్ధిపై ప్రత్యేక సమావేశం



మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ మల్లేశ్ అధ్యక్షతన శనివారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. సీసీరోడ్లు, అండర్ డ్రైనేజీ, గ్రామ పంచాయతీ ప్రారంభం, అంగన్‌వాడీ భవన నిర్మాణం, చెత్త సేకరణ తదితర అంశాలపై తీర్మానం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు, కోఆప్షన్ మెంబర్ ఏల్లేష్ తదితరులున్నారు.

### ◆ డ్వాక్రా సంఘాల బలోపేతానికి రూ.15వేలు

కౌడిపల్లి(నర్సాపూర్): కొత్తగా ఏర్పాటు చేసుకున్న డ్వాక్ర సంఘాల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం రూ. 15వేలు ప్రోత్సాహం అందిస్తుందని ఐకేపీ ఏపీఎం సంగమేశ్వర్ తెలిపారు. శనివారం మండలంలోని మనంతయపల్లి తండా, మర్రిచెట్టుతండా పంచాయతీలలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం డ్వాక్ర సంఘాల బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసుకునే సంఘాలకు రూ. 15వేలు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. నోడల్ అధికారి, ఎస్‌బీఐ మేనేజర్ లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడ ఫీల్డ్ ఆఫీసర్ ఈశ్వర్, ఆయా తండాల సర్పంచ్ జీవులనాయక్, బుజ్జివాల్యనాయక్ పాల్గొన్నారు.

### ◆ నీటి ఎద్దడిని నివారించండి

హవేళిఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని బి.తిమ్మాయిపల్లి గ్రామంలో భగీరథ నీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆరోపించారు. తమ గ్రామానికి సరఫరా చేసే మోటార్ కూడా పాడైపోయినా ఇంత వరకు ఎలాంటి మరమ్మతులు చేయలేదు. దీంతో నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. ఈ విషయంపై సెక్రటరీకి ఎన్నిమార్లు విన్నవించినా.. పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. అధికారులు స్పందించి సమస్యను తీర్చాలని కోరుతున్నారు.

### ◆ ఆర్థిక సాయం

పాపన్నపేట(మెదక్): మండలంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలకు శనివారం మెదక్ ఎమ్మెల్యే తరఫున ఆయన అనుచరులు ఆర్థిక సాయం అందజేశారు. రామతీర్థంలో ఇటీవల మరణించిన రాములు, నాగ్సాన్‌పల్లిలో మ్యాదరి రామచందర్ కుటుంబీకులకు ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు షాహెద్ పాషా, నర్సింలు, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

### ◆ అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

తూప్రాన్: పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద శనివారం అంగన్‌వాడీ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ప్రియాంక, కౌన్సిలర్లు వెంకటేష్, సత్యలింగం, రవీందర్ గుప్తా, భగవాన్‌రెడ్డి, రాజు, ఐసీడీఎస్ సీడీపీఓ హేమ భార్గవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునీతా, టీచర్లు, నాయకులు లక్ష్మణ్, సమీర్ పాల్గొన్నారు.

### ◆ చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నర్సాపూర్ రూరల్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. నర్సాపూర్– వెల్దుర్తి రహదారిలోని లింగాపూర్ సమీపంలో శుక్రవారం గేదెను తప్పించబోయి చెట్టును ఢీకొన్న ప్రమాదంలో శివ్వంపేట మండలం గ్రామానికి చెందిన ఉప్పరి నాగరాజు అక్కడికక్కడే మృతి చెందగా ప్రశాంత్(27)కు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రశాంత్‌ను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు నర్సాపూర్ ఎస్ఐ శివకుమార్ తెలిపారు.